ENADU 12 JUN 2021

## పాఠశాలల్లో ప్రవేశాలపై మార్గదర్శకాలు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలు కల్పించేందుకు ఏ విధానం అమలు చేయాలన్న అంశంపై విద్యా శాఖ సంచాలకుడు పీటీ రుద్రగౌడ అన్ని పాఠశాలలు, విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం వెబినార్ నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరంలో పాఠ్యాంశాలు బోధన, ప్రవేశాలపై వారంలోగా మార్గదర్శకాలు రూపొందించాలని నిర్ణయించారు.



ర్యాలీగా తరలివస్తున్న గొల్లపల్లి

## ఎమ్మెల్యే గొల్లపల్లికి ఘన స్వాగతం

**యానాం:** పుదుచ్చేరి అసెంబ్లీలో శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి శుక్రవారం తొలిసారి యానాంకు విచ్చేసిన గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు అభిమానులు, కార్యకర్తలు, ప్రముఖులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. స్థానిక పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళి అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు వీధులు, కురసాంపేట, ఫరంపేట, దొమ్మేటిపేట, దరియాలతిప్ప, గిరియాంపేట, సావిత్రినగర్, మెట్టకూరు, గోపాల్‌నగర్, కనకాలపేట గ్రామాల్లో పర్యటించారు.

ANDHRA JYOTHI 12 JUN 2021

## ఎమ్మెల్యే గొల్లపల్లికి ఘన స్వాగతం



యానాం, జూన్ 11: బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా యానాం వచ్చిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. పుదుచ్చేరి అసెంబ్లీలో మే26న బాధ్యతలు స్వీకరించి, అనంతరం పుదుచ్చేరి, ఢిల్లీలలో పర్యటించి పలువురు రాజకీయ నాయకులను, అధికారులను కలుసుకున్నారు. శుక్రవారం యానాం వచ్చిన ఎమ్మెల్యే అశోక్ పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పురవీధుల్లో, వివిధ గ్రామాల్లో ఆయన అభిమానులతో కలిసి పర్యటించారు.

SAKSHI 12 JUN 2021

### యానాంలో పది...

యానాం: నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం 10 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదైనట్లు జీజీహెచ్ డీడీ కె.సత్యనారాయణ తెలిపారు.

### ఉప్పలగుప్తంలో 8...

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే అశోక్‌ను అభినందిస్తున్న అభిమానులు

యానాం: నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తానని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. పుదుచ్చేరి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారి యానాం వచ్చిన ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు.

PRAJA SAKTHI 12 JUN 2021

## ఎంఎల్‌ఎ అశోక్‌కు ఘనస్వాగతం

ప్రజాశక్తి-యానాం

ఎంఎల్‌ఎగా ప్రమాణస్వీకారం అనంతరం యానాంలోని పలు అభివద్ధి పనుల నిమిత్తం పుదుచ్చేరి, ఢిల్లీ పర్యటనలు ముగించుకుని మొదటి సారి నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే అశోక్‌కు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మొదటగా అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ్నుంచి యానాంలోని పురవిధుల గుండా అభిమానులు కార్యకర్తల మధ్య నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెజవాడ గార్డెన్స్‌లోని పార్టీ కార్యాలయనికి చేరుకుని ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వినతి పత్రాలను తీసుకున్నారు త్వరలోనే తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.